


# అడల్ట్స్ ఓన్లీ!




ప్రపంచంలో జవాబు లేని ప్రశ్నలుండొచ్చు గానీ,

ప్రశ్నలేని జవాబు ఉండదు. ఇది థియరీ.

థియరీకి ప్రాక్టికాలిటీకి అందని ప్రశ్నలుంటాయా? ఉంటాయి!

నాలో ఎప్పుడూ ఉదయించే ప్రశ్న అదే...!

'ప్రేమ భౌతికమైనదా..మానసికమైనదా?'

లౌకికం కానిదల్లా అలౌలికం అని నేనంటే కాదని కాలం 'అవసరం'అని బదులిస్తే... అభిప్రాయానికీ పరిస్థితికీ మధ్య-

నా ప్రేమ బ్రతికి చచ్చిందో...

లేక చచ్చి బ్రతికిందో...

ఓడి గెలిచిందో.. గెలిచి ఓడిందో మీరే చెప్పాలి!

★★★

నా కథ కన్నా ముందు నా ప్రారంభం... ప్రేమ!

ఆమె కథకన్నా ముందు ఆమె ప్రారంభం... సెక్స్!

"కృష్ణా..." ఇంద్రాణి తీయని కంఠం మత్తుగా ఏవో లోకాల్నించి వినిపిస్తున్నట్టు లీలగా ధ్వనించింది.

"ఊ..." అమృతాన్ని ఆస్వాదించడంలో పడి వాస్తవానికి దూరంగా ఉన్న నేను బరువుగా కళ్లెత్తాను. అమృతమంటే నా దృష్టిలో అధర చుంబనం కాదు. మధుర బంధనం.

ఆమె కళ్లల్లో అదో లాంటి కైపు. నా కళ్లల్లో వెలిగే మెరుపు. రెంటికీ భేదం అప్పుడు నాకు తెలీదు. ఎందుకంటే నా దృష్టిలో ప్రేమ అలౌకికం కదా!

ఇద్దరం ఒకే కప్పు కింద, ఒకే రగ్గుకింద, ఎవరి కింద ఎవరో తెలీని తమకం కింద, ఏమీ లేకుండా నగ్నంగా ఉన్నాం. అందుకే 'మనసు' కూడా బట్టలు విప్పుకుని నగ్నత్వాన్ని ప్రదర్శిస్తోంది.

ఏకాంతం, వణికించే చలి, ఊరికి దూరంగా విసిరేసినట్టున్న నా గది, మధ్యన బెడ్ మీద మేము...

ఆమె నా మీద చేయివేసి దగ్గరికి లాక్కుంది. నేనామె నడుం వంపులో చేయి బిగించి గుండెల్లో తల దాచుకున్నాను. ఎత్తయిన ఎద మధ్య నా తల గర్భసంచీలోని బిడ్డకి మల్లే కదులుతోంది. ఎత్తయిన నా ఎదురు రొమ్ముల మీది గుబురు వెంట్రుకల్లో ఆమె వేళ్లు దొరకని పెన్నిధికోసం వెదుకుతున్నట్టు కదులుతున్నాయి.

ఆమె నాలో శరీరాన్ని దాచుకోవడానికి ప్రయత్నిస్తోంది.

నేను ఆమెలో మనసుని దాచుకోవడానికి ప్రయత్నిస్తున్నాను.

ఇక్కడా భేదమే! ఆమె శరీరం కాంక్షతో రగిలిపోతోంది. నా శరీరం ఆత్మీయమైన ఆలంబన కోసం వెదుకుతోంది.

టచ్‌మీ అంటూ ఆమె... టచ్ మీ నాట్ మొక్కలా నేను...

హార్ట్ టచ్ అయింతర్వాత ఫిజికల్ టచ్ చిన్న విషయం!

కాసేపు ఆమె నాలో వేడిని వెదికి నిస్సహాయంగా, "కృష్ణా.. చంపేస్తున్నావ్!" అంది.

"లేదు ఇంద్రా! ప్రేమని బ్రతికిస్తున్నాను." గొణుగుతున్నట్టు చెప్పాను.

"మనం కలిస్తే ప్రేమ చచ్చిపోతుందా?" కినుకగా ఆమె కంఠం.

"బ్రతికి ఉండదేమోనని భయం!"

"రెంటికీ తేడా లేదు" చిరాగ్గా అంది.

"ఉంది ఇంద్రా! మానసికమైన ప్రేమకు మరణం లేదు. భౌతికమైన ప్రేమకు మరణం తప్పకుండా ఉంటుంది."

"ఛ!" నన్ను వెనక్కి నెట్టి, "...చేతకాదని చెప్పు" అంది రెచ్చగొట్టే స్వరంతో.

చిన్నగా నవ్వాను. "తప్పు జరగటానికి పెద్ద టైమ్ అక్కర్లేదు. ఒక్క క్షణం చాలు. కానీ పవిత్రత జీవితకాలం కావాలనుకున్నా రాదు." అన్నాను.

"అంటే మనమిక పెళ్లే చేసుకోమా?"

"ఏమో, ఈ తాత్కాలిక సుఖం మన మధ్య ఆకర్షణని దూరం చేస్తే- ఈ ప్రేమ పెళ్లిదాకా వెళ్లటం కష్టం. అందుకే పెళ్లయ్యేదాకా వద్దు."

"ఛఛ. నీలాంటి బుద్ధావతారాన్ని ఎక్కడా చూడలేదు. ఓ అమ్మాయి తనంతట తాను నీ గదిదాకా వచ్చి, నీతో పాటు నగ్నంగా పడుకున్నా చలించటం లేదంటే, నిన్ను చేతకానివాడివని అనుకోవాలా, ప్రవరాఖ్యుడివనుకోవాలా?"

నాకెందుకో నవ్వొచ్చింది. నిగ్రహానికి

చేతగానితనం అని పేరు పెట్టుకున్న ఆమె అమాయకత్వాన్ని చూస్తే జాలి వేసింది.

''ప్రవరాఖ్యుడయినా అర్జునుడయినా కట్టుబడింది నైతిక విలువలకు. అంతేగానీ చేతగాక కాదు.'' సర్ది చెప్పడానికి ప్రయత్నించాను.

''ప్రతీ చేతగాని వాడూ ఇదే మెట్ట వేదాంతం చెప్తాడు'' కసిగా అంది.

''వినటం వల్ల లాభం లేకపోవచ్చు. కనీసం నష్టం ఉండదు.''

''ఇవన్నీ వినటానికి నేనిక్కడికి రాలేదు.''

విసురుగా నన్ను వెనక్కి నెట్టి లేచింది. పక్కన కుప్పగా పడివున్న బట్టల్ని అందుకుని నా ముందే డ్రెస్ వేస్కోసాగింది. అయినా నేను కదలలేదు. వెళ్తున్న ఆమెని వారించడానికి ప్రయత్నించలేదు. ఆమె కోపంగా వెళ్లిపోతేనయినా 'తప్పు' ఆగిపోతుంది కదా, అన్న ఆలోచన.


కొద్ది క్షణాల తరువాత బయట సన్నీ స్టార్టయిన చప్పుడు... క్రమక్రమంగా దూరమైంది.

ఇంద్రాణి వెళ్లిపోయింది.

పవిత్రత, నైతికత, థియరీ మధ్య నిశ్శబ్దంగా నేను రగ్గుకింద మనసుని దాచుకుని ఒంటరిగా మిగిలిపోయాను.

ఒక ఆడపిల్లకి కావాల్సింది పవిత్రత అని నేననుకున్నాను.

కాదనీ, థ్రిల్ అనీ ఇంద్రాణి నిరూపించింది... ఆ విషయం వారం రోజుల తరవాత నాకర్థమైంది. ఈమధ్యలో ఇంద్రాణి మరోసారి నా గదికొచ్చింది.




★★★

ఆరోజు...

ఆఫీసు నుండి తిరిగొచ్చి స్నానం చేసి కాఫీ తాగుతూ కిటికీలోంచి బయటకు చూస్తున్నా...

బయట మైదానంలో పిల్లలు ఆడుకుంటున్నారు. అందరి ముఖాల్లోనూ పట్టుదల, గెలవాలీ, సాధించాలీ అనే తపనే!

నాకు నా ప్రేమ విషయం గుర్తొచ్చింది.

ప్రేమలో గెలవాలని మగవాడిగా ఓడిపోవటం...

ఓడటంలో కూడా గెలిచానన్న సంతృప్తిని పొందటం...

నా సంతృప్తి ఇంద్రాణికి ఛాదస్తంగా కనిపించటం...

> వాళ్లిద్దరూ అది హోటలనీ, చుట్టు పక్కల ఎవరైనా గమనిస్తారనీ ఆలోచనే లేకుండా వున్నారు. ఆమె చేయి అతడి చేతిలో నలిగిపోతోంది. అతడి కాలు ఆమె కాలుని సుతారంగా రాస్తోంది. ఇక భరించలేకపోయాను.

ఇంద్రాణి చుట్టూ నా ఆలోచనలు పరిభ్రమించడం మొదలుపెట్టిన అయిదు నిముషాల్లోనే ఆమె ప్రత్యక్షమైంది.

సంభ్రమాశ్చర్యాలతో కళ్లెత్తాను.

ఆమె ఆరాధనగా చూస్తూ నా దగ్గరికి వచ్చి, మోకాళ్ల మీద కూర్చుని తలని నా వొళ్లో పెట్టుకుంది. నేను వెనక్కి వాలి కళ్లు మూసుకున్నాను.

ఈ మధురమైన ఆస్వాదన ముందు-

కారే స్వేదం- కదలే శరీరం... కరిగే కామం....

ఎందుకు పనికొస్తాయి?

కొద్ది క్షణాలు నేనలా పారవశ్యంలో ఉండగానే ఆమె లేచి ''పద'' అంది.

''ఎక్కడికి?'' తలని కాస్త వంచి ఆమె పొట్టకేసి హత్తుకుంటూ అన్నాను.

''మనమధ్య ఏర్పడిన ఈ గ్యాప్ తొలిగిపోయింది కదా? అలా ఎక్కడికైనా తీసుకు వెళ్లు. ఈ మూడ్‌ని హాపీగా సెలబ్రేట్ చేసుకుందాం.''

''నెలాఖరు'' బలహీనంగా నవ్వాను.

క్షణాల్లో ఆమె ముఖం ఎర్రబడింది. ''ఛీ ఛీ! ఎప్పుడూ బీద అరుపులేనా?'' అంది.

నా మనసు చివుక్కుమంది.

మేఘం తొలిగినప్పుడు వర్షంలా కన్నీ రొచ్చింది.

మేఘం అడ్డొచ్చినప్పుడు ఆవిరిలా కన్నీరింకింది.

అయిదు నిమిషాలుండి ఆమె వెళ్లిపోయింది. మళ్లీ రాలేదు.

రాదని నాకు తెలీదు. వస్తుందన్న ఆశతో వారం గడిపాను.

ఆ ఆశని తృంచడానికి వారం తర్వాత ఆమె కనబడింది...

...కొత్త బోయ్ ఫ్రెండ్‌తో!

★★★

ఇంద్రాణి, ఎదురుగా తెల్లటిబట్టల నల్లటి యువకుడు...

కాస్త దూరంగా కార్నర్ టేబుల్ దగ్గర నేను...

వాళ్లిద్దరూ అది హోటలనీ, చుట్టు పక్కల ఎవరైనా గమనిస్తారనీ ఆలోచనే లేకుండా వున్నారు.

ఆమె చేయి అతడి చేతిలో నలిగిపోతోంది.

అతడి కాలు ఆమె కాలుని సుతారంగా రాస్తోంది.

ఇక భరించలేకపోయాను. సరాసరి వెళ్లి ఎదురుగా నిలబడి గొంతు సవరించుకున్నాను. ఇద్దరూ ఉలిక్కిపడి చేతులు తీసేసుకుని నావేపు చూశారు.

రామాయణ కథలోకి ప్రవేశం చేసిన రావణుణ్ణి చూసినట్టుంది ఆమె చూపు.

రామాయణంలో పిడకల వేటలా...పానకంలో పుడకలా అనిపించినట్టుంది ఆ తెల్లటి బట్టల నల్లటి వాడి చూపు...

వాడి చూపు ప్రశ్నార్థకం...? ఆమె చూపు ఆశ్చర్యార్థకం...! నా చూపు కామా...,

## A జోక్స్

### లేకుండా...

రమణి, రాజారావులకి కొత్తగా పెళ్లయిన రెండు నెలలకే రాజారావు నెల రోజుల పాటు కాంప్‌కెళ్ళాల్సి వచ్చింది. రమణి అతన్ని సాగనంపుతూ- ''ఈనెలరోజులూ మీరు లేకుండా నేనేం చేయాలో అర్థం కావడం లేదు...'' అంది. ''నేను లేకుండా నువ్వేం చేయకూడదో అది మాత్రంచేయకు'' చెప్పాడు రాజా రావు.

★★★

### స్పెషల్

అంతా అమ్మాయిలే సర్వీసింగ్ చేసే ఓ భోజన హోటలుకి వెళ్లాడు రాజబాబు. అందమైన అమ్మాయి మెనూ కార్డు తెచ్చి అతని ముందుంచింది. అందులో ఫ్రెంచి భోజనం ఖరీదు రెండు వందల రూపాయలు అని రాసుంది ఆఖర్లో.

''ఫ్రెంచి భోజనం అంటే ఏంటి?'' అడిగాడు రాజబాబు.

''అంటే అదీ మామూలు భోజనమేనండీ. కాకపోతే మేం బట్టల్లేకుండా సర్వ్ చేస్తాం...'' చెప్పిందా అమ్మాయి.

-గుత్తుల శ్రీనివాసరావు (దొంతికుర్రు)

# స్నేహలత

★బోడ శంకర్‌కుమార్
చదువు: 10వ తరగతి, వయసు: 21సం.లు, హాబీలు: సంగీతం, అడ్రసు: బోడ శంకర్‌కుమార్, సాగర్ జువెలెరీ కో, పోస్ట్‌బాక్స్: 26099, కోడ్: 13121, సఫత్, కువైట్.

★ఎస్.ఎ.సిద్దిక్
చదువు: డిఎమ్ఇ, వయసు: 26సం.లు, హాబీలు: బొమ్మలు గీయడం, అడ్రసు: ఎస్.ఎ.సిద్దిక్, పిబినెం: 603, యస్‌బిఎమ్‌సి లిమిటెడ్, కెఫ్‌సిహెచ్, జీజాన్, కె.ఎస్.ఎ.

★వి.రమేష్
చదువు: 10వ తరగతి, వయసు: 40సం.లు, హాబీలు: పత్రికా పఠనం, అడ్రసు: వి.రమేష్, రోటో పేకింగ్ కో, ఎల్ ఎల్‌సి, పి.బాక్స్: 53193, దుబాయ్, యు.ఎ.ఇ.

★బి.అనిల్‌రెడ్డి
చదువు: బి.ఎ, వయసు: 22సం.లు, హాబీలు: పుస్తకాలు చదవడం, అడ్రసు: బి.అనిల్‌రెడ్డి, ఎస్ఆర్‌నెం: 775343, ఎయిర్‌మెన్ మెస్, ఎయిర్‌ఫోర్స్ స్టేషన్, హైగ్రౌండ్స్, చండీఘర్-160004.

★జి.విజయగౌడ్
చదువు: ఇంటర్, వయసు: 18సం.లు, హాబీలు: పత్రికలు చదవడం, అడ్రసు: జి.విజయగౌడ్, ఇంటినెం: 25/16-7, కొండపేట డోన్, కర్నూలు జిల్లా.

★జె.దయాకర్
చదువు: బియస్సీ, వయసు: 21సం.లు, హాబీలు: క్రికెట్, అడ్రసు: జె.దయాకర్, టినెం: 9630584, ఎటిటి-24, జ్యోతి-1, ఎమ్‌టిఐ, ఎఫ్ స్టేషన్, తాంబరం, చెన్నై-600046.

★సిలువేరి సత్యం
చదువు:-, వయసు: 19సం.లు, హాబీలు: పుస్తకాలు చదవడం, అడ్రసు: సిలువేరి సత్యం, న్యూస్టార్ హేర్ ఆర్ట్ జనతా మార్కెట్, సెక్టార్-3, నిరోల్ న్యూ, ముంబాయి-400406.

★బి.సాయితేజ
చదువు: 10వ తరగతి, వయసు: 18సం.లు, హాబీలు: పత్రికలు చదవడం, అడ్రసు: బి.సాయితేజ, ఓంసాయి కిరణా అండ్ కూల్‌డ్రింక్స్, నాంసానిపల్లి(వయా), కరీంనగర్-505162.

★యస్‌హెచ్.కిషోర్
చదువు: ఇంటర్, వయసు: 16సం.లు, హాబీలు: పత్రికలు చదవడం అడ్రసు: యస్‌హెచ్.కిషోర్, సన్నాఫ్ యస్.హరనాథ్, మెయిన్‌రోడ్, పొదిలి-523240.

★ఎ.శ్రీను
చదువు: బియస్సీ, వయసు: 21సం.లు, హాబీలు: పుస్తకాలు చదవడం, అడ్రసు: ఎ.శ్రీను, సర్వేఆఫ్ ఇండియా(క్వార్టర్స్), నెం: జె-4, కోరమాంగల, బెంగుళూరు-560034.

★ఎ.బసవరాజు
చదువు: బి.ఎ, వయసు: 32సం.లు, హాబీలు: పుస్తకాలు చదవడం, అడ్రసు: ఎ.బసవరాజు, బస్టాప్, ఆర్.ఎమ్.నగర్, బెంగుళూరు-560016.

---

''నేను బిజీగా ఉన్నాను. తరవాత ఫోన్ చెయ్ కృష్ణా!'' ఆమె మాట ఫుల్‌స్టాప్!

'క్వశ్చెన్ ప్లస్ ఆన్సర్ ఈజ్ ఈక్వల్‌టూ క్వశ్చెన్' అనేది రాంగ్ థియరీ.

ఇప్పుడా రాంగ్ థియరీతోనే నేనామె వేపు 'డాష్'లా బ్లాంక్‌గా చూశాను. ఆమె చిన్నమాటతో 'ఫిలప్' చేసింది.

''మా కజిన్!'' అంటూ తెల్లటి బట్టల నల్లటి మనిషిని నాకు చూపించింది.

''మా అన్నయ్య ఫ్రెండ్'' అంటూ నన్ను ఆ బ్లాకండ్ వైట్‌గాడికి చూపించింది.

వాడు చేయి సాచాడు. నేను కలపలేదు. వాడు భుజాలెగరేశాడు. నేను కళ్లెగరేశాను.

ఆ తర్వాత ఇంటికొచ్చి ఫుల్‌గా మందుకొట్టాను.

నెలాఖరు నాకు గుర్తురాలేదు.

ఎందుకంటే నాకు అంతకుముందు రోజే ప్రమోషనొచ్చింది.

నెలకు పదివేల జీతం ఫిక్సయింది.

★★★

నేను ఊహించని విధంగా పది పదిహేను రోజులకి ఇంద్రాణి నుంచి ఫోనొచ్చింది.

''సారీ కృష్ణా! ఆరోజు మాకజిన్ ఇంట్లో చెప్తాడేమోనని భయం వేసి అబద్ధం చెప్పాల్సి వచ్చింది.'' అంది అపాలజిటిగ్గా.

''ఇట్సోకే!'' అన్నాను ఏమనాలో తెలీక.

''ఇన్నాళ్లూ నీకు దూరంగా ఉన్నందుకు సారీ. నీ ప్రేమ ఎంత గొప్పదో, నువ్వెంత మంచివాడివో ఆలస్యంగా అర్థమయింది...''

ఆమె ఇంకా ఏదో చెప్పబోతోంటే మధ్యలోనే కట్ చేసి, ''ఎలా?'' అన్నాను.

ఆమెకి అర్థం కానట్టుంది.

''ఏమిటీ?'' అంది.

''నా ప్రేమ గొప్ప ప్రేమని ఎలా అర్థమయింది?''

''ఎలా ఏమిటి? నేను కాక నిన్నెవరు అర్థం చేసుకుంటారు?'' పిచ్చినవ్వుతో కలసిన పిచ్చిమాట వొదిలింది.

ఆ చచ్చు సమాధానాన్ని ఏమాత్రం పట్టించుకోకుండా నేనే చెప్పాను.

''ఎలా అర్థమయిందో నేనే చెప్తాను విను. నీ బోయ్ ఫ్రెండ్... అదే నువ్వు కజిన్ అని చెప్పే ఆ బ్లాక్ అండ్ వైట్‌గాడు నిన్ను వాడుకుని నీకు హాండిచ్చి ఇంకోదాన్ని చూసుకోవటం మొదటి కారణం. ఇక రెండో కారణం... చాలా సింపుల్! నాకు ప్రమోషనొచ్చిందని నీకు తెలీటం.''

అటునుంచి సమాధానం లేదు.

మౌనం.....

వెంటనే రాదనీ, తేరుకోవడానికి చాలా టైమ్ పడుతుందనీ తెలుసు.

అందుకే నేనే చెప్పాను...

''నీకు ఏమర్థమయిందన్న విషయం పక్కన పెడితే-నాకు మాత్రం ఒకటి ఆలస్యంగా అర్థమయింది. అదేంటంటే నిజంగానే ప్రేమ గొప్పదని! అందుకే నీలాంటిదానికి అపాత్రదానం చేయనీయకుండా ఆపింది. గుడ్‌బై!'' ఫోన్ పెట్టేశాను.

★★★

అంత గాఢంగా విమర్శించినా ఆమె మరొకడిని ట్రై చేస్తూ కనబడింది.

అందరు మగవాళ్లూ నాలా ఉండనట్టే..


అందరు ఆడవాళ్లూ ఆమెలా ఉండక పోవచ్చు!

ఏదేమయినా ఒక్కటి మాత్రం నిజం...

నేను ఓడినా గెలిచాను.. ప్రేమలో కాదు-జీవితంలో!

ఇప్పుడు నా భార్యని మనస్ఫూర్తిగా ప్రేమిస్తున్నాను.. థియరీ కలిసిన ప్రాక్టికాలిటీతో!

★



## తల్లయిన మీనాక్షి!

స్వతహాగా దక్షిణాది అమ్మాయే అయినా కూడా ముంబాయిలోనే పెరిగి బాలీవుడ్‌లో హీరోయిన్‌గా రాణించిన మీనాక్షి శేషాద్రి దర్శకుడు రాజ్‌కుమార్ సంతోషి ప్రేమను నిర్ద్వంద్వంగా తిరస్కరించి అతన్ని పాపం భగ్నప్రేమికుడ్ని చేసింది. అఫ్‌కోర్స్ సంతోషి ఆనక కోలుకుని వేరే అమ్మాయిని పెళ్లాడాడు. ఆ తర్వాత అమెరికాలో సెటిలైన ఓ వ్యాపార వేత్తని పెళ్లి చేసుకుంది మీనాక్షి. అక్కడ కొన్నాళ్లు ఇక్కడ కొన్నాళ్లు అన్నట్టుగా అమెరికా ఇండియాలలో వుంటూ ఒకటి రెండు సినిమాల్లో నటించింది కూడా. మీనాక్షికి సంబంధించిన తాజా విషయం ఏమిటంటే- ఆమె తల్లిగా మారింది. ఇటీవలే మగబిడ్డని ప్రసవించింది మీనాక్షి. మరి పిల్లాడు కాస్త పెద్దయ్యే వరకూ సినిమాలు లేనట్టే!

-జె.ఎం.